

శ్రీవారి సేవలో
నారా కుటుంబం
2

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 22 మార్చి 2025

రేవంత్ రెడ్డితో
## హరీష్ రావు భేటీ

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు



2

సంపుటి: 14, సంచిక: 349 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## గ్లోబల్ ఎనర్జీలో... లీడర్‌గా ఎదుగుతున్న భారత్

బొగ్గు ఉత్పత్తిలో భారత్ రికార్డ్ : కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ మార్చ్ 21 (నిఘా న్యూస్) బొగ్గు ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు నెలకొల్పినట్టు బీజేపీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏకంగా బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాయిని భారత్ అధిగమించిందని, ఇది దేశానికే గర్వకారణం అని కొనియాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అత్యాధునిక సాంకేతికతలు, సమర్థవంతమైన పద్ధతుల్లో బొగ్గు ఉత్పత్తిని పెంచామని ..మిగతా 2లో



ఉగాది నుంచి
## సన్న బియ్యం

తెల్ల రేషన్ కార్డుదారులకు ముఖ్యమంత్రి రేవంత్ భరోసా

2


## దేశంలో నక్సలిజం... రాజకీయ సమస్య కాదు

టెర్రరిజంపై బీజేపీ "జీరో టాలరెన్స్"

మార్చి 31, 2026 నాటికి నక్సలిజ ఖతం

పదేళ్ల క్రితం ఉగ్రవాదుల అంత్యక్రియల ఊరేగింపులు సర్వసాధారణం

రాజ్యసభలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ మార్చ్ 21 (నిఘా న్యూస్) కేంద్రం హెూంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. హెూంమంత్రిత్వ శాఖ పనితీరుపై జరిగిన చర్చలో సమాధానమిస్తూ "ఈ దేశంలో మార్చి 31, 2026 నాటికి నక్సలిజం నిర్మూలించబడుతుందని చెబుతున్నా అని అన్నారు. ఇటీవల, వరసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోయిస్టులు మరణిస్తున్నారు. నక్సలిజం పొలిటికల్ సమస్య కాదని, పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు రెడ్ కారిడార్, మావోయిస్టుల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. ఇప్పుడు కేవలం 12 మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఉన్నాయని సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాల పనితీరు భేష్ అంటూ కొనియాడారు. ఇదిలా ఉంటే, జమ్మూ కాశ్మీర్ అంశం, ఉగ్రవాదం గురించి కూడా హెూం మంత్రి మాట్లాడారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో భారత యువత ప్రమేయం దాదాపుగా కనుమరుగైందని శుక్రవారం అన్నారు. యూపీఏ పాలనలో ఉగ్రవాదుల్ని కీర్తించే వారని, ఎన్డీయే పాలనలో ఇది అంతమైందని చెప్పారు. "పదేళ్ల క్రితం ఉగ్రవాదుల అంత్యక్రియల ఊరేగింపులు సర్వసాధారణం, ప్రజలు వారిని ..మిగతా 2లో

# తెలంగాణలో రోజువారి అప్పు... 17 వందల కోట్లు



బడ్జెట్‌పై చర్చలో బీజేపీపక్ష నేత

చర్చలో పరస్పర విమర్శలు

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్ మార్చి 21(నిఘా న్యూస్) బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞుల్కెతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో వీరికు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల ..మిగతా 2లో

## హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు

తమిళంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్య

కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి

ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు

రాజ్యసభలో హెూంమంత్రి అమిత్ షా వెల్లడి

2

## ఏకమవుతున్న... దక్షిణాది రాష్ట్రాలు!

నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

డీలిమిటేషన్ పై నేడు చెన్నైలో అఖిలపక్ష భేటీ

ఒకే వేదికపై రేవంత్, కేటీఆర్

తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో అఖిలపక్షం



హైదరాబాద్ మార్చ్ 21 (నిఘా న్యూస్) లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో ఆదివారం జరిగే అఖిలపక్ష సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హాజరవుతున్నారు. శుక్రవారం రాత్రికే సీఎం రేవంత్ చెన్నయ్ బయలు దేరారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇందుకు నిరసనగా పార్టీలకతీతంగా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని స్టాలిన్ నిర్ణయించారు. ఇందుకు దక్షిణాదిలోని అన్ని పార్టీలను ఏకం చేయాలని ఆయన సంకల్పించారు. నియోజక వర్గాల పునర్విభజనపై తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా ..మిగతా 2లో

## ఢిల్లీ బజారులో... తెలంగాణ పరువు తీసిన కవిత

మాకు ఢిల్లీ వ్యాపారులతో సంబంధాలు లేవన్న సీతక్క

మండలిలో కవితకు కౌంటర్ ఇచ్చిన మంత్రి

తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ అన్న కవిత




2



విశాఖ మాస్టర్ ప్లాన్‌పై
## మంత్రి సమీక్ష

స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు

విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో నారాయణ సమావేశం

2

## రుణమాఫీలో మోసాలు




అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్

అందరికీ అందని రైతు భరోసా సాయం

శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు




2

# హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు

## తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య
## కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
## ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
## రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి21(నిఘా న్యూస్) రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల వీరి ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత



రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడిరచారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య,%ఎ% పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడిరచారు.



# శ్రీవారి సేవలో నారా కుటుంబం

### ఘనంగా నారా దేవాన్ష్ పుట్టిన రోజు

తిరుమల మార్చి 21(నిఘా న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్స్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. కాగా దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏడాది తిరుమలలో ఒక్క రోజు అన్నదానానికి అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే.



# గ్లోబల్ ఎనర్జీలో... లీడర్‌గా ఎదుగుతున్న భారత్

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు ఇది తప్పకుండా పరిష్కారాన్ని చూపుతుందని ఆయన అన్నారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిని, ఇంధన భద్రతను పెంచుతుందని, కార్మికుల నిబద్ధతను లోకానికి చాటిచెబుతుందని అన్నారు. ఈ విజయంలో కార్మికులది కీలక పాత్ర అని తెలిపిన కిషన్ రెడ్డి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్లోబల్ ఎనర్జీలో భారత్ లీడర్ గా ఎదుగుతోందని పేర్కొన్నారు.

# తెలంగాణలో రోజువారి అప్పు... 17 వందల కోట్లు

మొదటి పేజీ తరువాయి...

కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని, భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్ గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. వీరి నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

# ఏకమవుతున్న... దక్షిణాది రాష్ట్రాలు!

మొదటి పేజీ తరువాయి...

జాతీయ స్థాయిలో అన్ని పార్టీలను ఏకం చేసే పనిలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో నియోజకవర్గాల పునర్విభజనపై ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఇందులో సభ్యులుగా ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై రాష్ట్రంలో అన్ని పార్టీలను ఏకం చేసే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కమిటీకి కట్టబెట్టారు. మూడు రోజుల క్రితం శాసనసభ ఆవరణలోని కమిటీ హాల్లో ఈ కమిటీ నిర్వహించిన తొలి సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీలు గైర్హాజరయ్యాయి. కాంగ్రెస్, ఎంఐఎం, సీపీఐ, సీపీఐ(ఎం) మాత్రమే హాజరయ్యాయి. డీలిమిటేషన్ అంశంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై పగబట్టి కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని తెలంగాణాలో ఉన్న 17 లోక్‌సభ స్థానాలను కుదించే ప్రయత్నం చేస్తోందని దీన్ని అడ్డుకుని పోరాడే సమయం ఆసన్నమైందని అఖిలపక్ష భేటీలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, జానా రెడ్డి పిలుపు నిచ్చారు. కాగా శనివారం డీఎంకే ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ పక్షాన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాజరవుతున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# రేవంత్ రెడ్డితో హరీష్ రావు భేటీ

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు

హైదరాబాద్ మార్చ్ 21 (నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, పద్మారావు గౌడ్ , మల్లారెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో దాదాపు 15 నిమిషాల పాటు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించట్లేదని ఈ సందర్భంగా వారు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు.. గంట క్రితమే అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విమర్శలు చేస్తే.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి రెచ్చిపోయారు. ఇది జరిగిన కాసేపటికే ఇరువురు కలిసి ప్రొటోకాల్ అంశంపై చర్చించుకోవడం ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వాన్ని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కేటీఆర్‌లను రేవంత్ రెడ్డి అసెంబ్లీతో పాటు, వివిధ సభల్లో తీవ్రంగా విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు సైతం కాంగ్రెస్ సర్కార్‌ను, రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. భిన్నదృవాలుగా ఉండే బీఆర్ఎస్‌నేతలు, రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశమవ్వడం ఆసక్తిగా మారింది.

# ఉగాది నుంచి సన్న బియ్యం

హైదరాబాద్ మార్చి 21(నిఘా న్యూస్) రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని



చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడిరచారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే, నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఢిల్లీ బజారులో తెలంగాణ పరువు తీసిన కవిత

హైదరాబాద్ మార్చి 21(నిఘా న్యూస్) శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. వీరి కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది వీరిరు, వీరి కుటుంబం అని మండిపడిరది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్ మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీఆర్ఎస్.మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు. పావలా వడ్డీ ఇవ్వలేదు. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3,700 కోట్ల వడ్డీలు చెల్లించలేదని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను వీరిరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లుగా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. వీరిరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. వీరిరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.వీరిరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు. బిఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. వీరిరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. వీరిరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. మేము వచ్చి 15 నెలలు అయింది. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడిరది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. వీరిరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.ఎన్నో హావిరీలు తుంగలో తొక్కారు. రాష్ట్రం పరువు తీసింది వీరిరే,తప్పుడు ప్రచారం చేయొద్దు. ఎఫ్‌ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. వీరిరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# దేశంలో నక్సలిజం... రాజకీయ సమస్య కాదు

కీర్తించేవారు. కానీ ఇప్పుడు ఉగ్రవాదులు చస్తే వారిని అక్కడికక్కడే ఖననం చేస్తున్నారు. వారి బంధువులు ఒకప్పుడు ప్రభుత్వం ప్రోత్సాహకాలు, పదవుల్ని అనుభవించేవారని, ఇప్పుడు వారందర్నీ నిర్దాక్షిణ్యంగా తొలగించి బలమైన సందేశం పంపామని అమిత్ షా అన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద ఘటనలు తగ్గినట్లు డేటాను సభలో ప్రస్తావించారు. గణాంకాలను పోల్చి చూస్తే, 2004, 2014 మధ్య, ఈ ప్రాంతంలో 7,217 ఉగ్రవాద సంఘటనలు జరిగాయని, 2014, 2024 మధ్య ఈ సంఖ్య 2,242కి తగ్గిందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వంలో ఉగ్రవాదం కారణంగా మరణాలు 70 శాతం తగ్గాయని చెప్పారు. గత ప్రభుత్వాలు ఉగ్రవాదంపై మృదువుగా వ్యవహరించేవని, ఇప్పటి మోడీ ప్రభుత్వం ఉగ్రవాదంపై "జీరో-టాలరెన్స్" విధానంతో ఉందని వెల్లడించారు. కాశ్మీర్ అభివృద్ధి గురించి మాట్లాడుతూ జీ20 సమావేశం జరిగిందని, కాశ్మీర్‌లో సినిమా థియేటర్లు సాయంత్రం వేళల్లో తెరిచి ఉంటున్నాయని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఇప్పటికే రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ. 1.1 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయని షా పేర్కొన్నారు.

# విశాఖ మాస్టర్ ప్లాన్‌పై మంత్రి సమీక్ష

విశాఖపట్నం మార్చి 21 (నిఘా న్యూస్) భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని అన్నారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్



అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు.

### టౌన్ ప్లానింగ్‌పై చర్చ

టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు.

# రుణమాఫీలో మోసాలు

హైదరాబాద్ మార్చి 21(నిఘా న్యూస్) రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడిరచారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5 లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా, 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాద్కెనా ఒక్క ఎకరా సేకరింలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడిరది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట, మార్చ్ 21 (నిఘా న్యూస్):** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి పదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తొలి రోజు పరీక్షకు వచ్చిన విద్యార్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం నమోదు ఉందని ఆయన కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలి

### ఏ పీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి శీలం



**మొవ్వ, మార్చి 21 (నిఘా న్యూస్):** కృష్ణాజిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి 2024-25 ధాన్యం సేకరణ ఈనెల 31 తేదీ వరకు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకుంటామని చివరి తేదీని ప్రకటించడం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లం ఘించడమే. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుదని ఎన్నికల ముందు ఉదరగొట్టిన ప్రభుత్వం మార్చి 31 తో కొనుగోలు కేంద్రాలను మూసి వేయటం రైతులను అన్యాయం చేయటం గా భావించవలసి వస్తుంది. కృష్ణాజిల్లాలో ఇంకా 30 శాతం వరకు వరి కుప్పలు నూర్పుళ్ళు చేయాల్సి ఉంది. ప్రస్తుతం మినుము పంటను నూర్పుళ్ళు రైతాంగం చేస్తున్నారు. కావున మార్చి 31 డెడ్ లైన్ ఉపసంహరించుకుని చివరి గింజ వరకు రైతుల నుండి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ పీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు.

## శ్రీకాళహస్తిలో కబ్జాదారులకు కళ్లెం



**శ్రీకాళహస్తి, మార్చి 21 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ గుడి సమీపంలో నాగాలమ్మ పుట్ట వెనకాల కాలువ స్థలాన్ని కబ్జా చేశారు. విషయం తెలుసుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వర బాబు కబ్జాదారులకు కళ్లెం వేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు.వెంటనే ఎమ్మెల్యే కబ్జాలకు తావు లేకుండా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు తావు లేకుండా పాలన కొనసాగిస్తాం అని పేర్కొన్నారు. కబ్జాకు గురైన కాలువ స్థలానికి వెంటనే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కోటేశ్వర బాబు మాట్లాడుతూ ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాలనలో కబ్జాదారులకు చోటు ఉండనీయమని ప్రెస్ క్లబ్ మిత్రుల సహకారంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ



**మౌలాలి, మార్చి 21 (నిఘా న్యూస్):** హెచ్ బి కాలనీ లోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖానాను నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్.గీత ఎన్ హెచ్ యు ఎం మేడ్చల్ మల్కాజగిరి జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్ లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్తీ దవఖానలో అందిస్తున్న సేవల గురించి వైద్యాధికారి డాక్టర్.శ్రావణ కౌముది ని అడిగి వారు అందిస్తున్న సేవలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు సకాలంలో అందుబాటులో ఉండాలని సమయ పాలన పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అన్ని మందులు అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు మందుల స్టాక్ తనిఖీ చేసుకొని మందులు కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ డైగ్నోస్టిక్స్ ద్వారా అన్ని రక్త పరీక్షలు అర్హులైన వారికి చేయాలని వెంటనే తగిన వ్యాధి నిర్ధారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జిల్లా అధ్యక్షుడిని కలిసిన బిజెపి నేతలు



**మేడ్చల్, మార్చి 21 (నిఘా న్యూస్):** రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మేడ్చల్ మండల బిజెపి సీనియర్ నాయకులు గౌరారం జగన్ గౌడ్ ఆధ్వర్యంలో తరలివెల్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, మేడ్చల్ మండల బిజెపి కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సిపి అనురాధ

**సిద్దిపేట, మార్చి 21 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు, సిద్దిపేట పట్టణంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.




ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్

**ములుగు, మార్చి 21 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో శుక్రవారం లంబాడి న్యాయవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు శ్యామల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడడానికి గత కుటుంబ పాలనకు వ్యతిరేకంగా లంబాడీలు ఓటువేసి, ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకున్నారని పేర్కొన్నారు. లంబాడిలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించ కుండా దగా చేసిందని, ఇందిరమ్మ రాజ్యానికి ఎప్పుడు అనుకూలంగా అభిమానంగా ఓటువేసి నమ్మకస్తుల జాబితాలో లంబాడీలకు మొదటి ప్రాధాన్యత లభించేదని అటువంటి వారికి మంత్రి వర్గంలో స్థానం లేకుండా పోవడం బాధాకరమని శ్యామల్ నాయక్ అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి లంబాడి లకు మంత్రివర్గంలో స్థానం కల్పించి ఆత్మ గౌరవం కాపాడాలని, లేని పక్షంలో లంబాడీల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని అన్నారు.



అంతేకాకుండా ఆత్మ గౌరవ పోరాటానికి లంబాడీలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా శ్యామల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్, గోపి నాయక్, ఇస్లావత్ వెంకట్ నాయక్, అజ్మీరా శ్రీధర్, అశోక్ నాయక్, అంగోత్ శామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జనవాణిలో ఎమ్మెల్యేకు ఫిర్యాదుల వెలువ

### వినతుల రూపంలో ఎమ్మెల్యే బత్తులకు దరఖాస్తులు

**కోరుకొండ, మార్చి 21 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్యక్రమాన్ని కోరుకొండ మండలం జనసేన పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి భారీగా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగిన ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు అందించారు. అలాగే నేడు కూడా ప్రజావాణి కార్యక్రమం బుచ్చంపేట గ్రామంలో జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక ప్రచారం

**కర్నూలు, మార్చి 21 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం, మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్త దాస్ జీ చేసిన ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ఆగమ పండితులు అగ్రహారం రాఘవేంద్రాచార్యులు స్థానిక మహిళలతో గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ భోజన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గ్రామ సర్పంచ్ యం.భాగ్యమ్మ,



యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమేశ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్నకేశవులు, తిమ్మప్ప, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట, మార్చి 21 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్ పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితరు వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాస విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు, ఫ్యాను, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అవసరమైన ఔషధాలు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పగడ్బందీగా




నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు.

# దళారుల జోక్యం లేకుండా సిఎం సహాయ నిధి

### మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కె.ఎల్.ఆర్

**మహేశ్వరం, అర్బన్, మార్చి 21 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ తో రోగుల కుటుంబాల్లో చిరుదీపాలు సీఎం రేవంత్ రెడ్డి వెలిగిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రోగులు ఆస్పత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తుక్కుగూడ తన కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని పెట్టి పార్టీలకు అతీతంగా నిరంతరం సీఎంఆర్ఎఫ్ పని చేయిస్తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులతో మహేశ్వరం నియోజకవర్గంలో వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపటం కేఎల్ఆర్ తన అదృష్టమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.1000 కోట్లకుపైగా నిధుల కేటాయించి వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆశాజ్యోతి అయిందని కేఎల్ఆర్ తెలిపారు. ఆన్ లైన్ చేయటంతో డబ్బులు నేరుగా బాధితుల కుటుంబాలకే దళారులు



లేకుండా అందుతున్నాయని కిచ్చెన్నగారు చెప్పారు. చెక్కుల పంపిణీలో రోగుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కోటగాళ్ల రంజిత్ కుమార్, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్.చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు పాండురంగ రెడ్డి, శివగల యాదయ్య, మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి, పొట్టోళ్ల అర్జున్, బైండ్ల కుమార్, హెరల్డ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి ధూప దీప నైవేద్య పథకం

### ప్రతి నెల 10 వేలు: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మార్చి 21 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించిన గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి అర్చకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలాద్రి రావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం కు ధూప దీప నైవేద్యం పథకంలోకి ఈ ఆలయాన్ని చేర్చేందుకు విశేష కృషి చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రతినెల 10వేలు ఈ స్కీమ్ లో ఆలయానికి నిధులు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి జీవో రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లైన్ డాక్టర్ నక్క సత్యనారాయణ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బొడ్డు సత్తిరాజు, ఆలయ అర్చకులు చంద్రమౌళి రాజీవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ బిజెపి అధ్యక్షుడిగా డప్పు దత్తసాయి



**చిలుకా నగర్, మార్చి 21 (నిఘా న్యూస్):** బిజెపి చిల్కానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా డప్పు దత్తసాయిని అధిష్టానం నియమించింది. గత ఐదు సంవత్సరాలుగా చిల్కానగర్ డివిజన్ యువమోర్చా అధ్యక్షుడిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ఇచ్చిన అనేక పోరాటాలు చేసి విషయం తెలిసిందే. పార్టీ కోసం కష్టపడి పని చేసినవారిని గుర్తుంచి డివిజన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం పట్ల చిల్కానగర్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డప్పు దత్తసాయి మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా పార్టీ అగ్రనేతలకు డివిజన్ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన భాధ్యతను శ్రద్ధతో నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు నావంతు కృషి చేస్తానని అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లుతున్నామని డివిజన్ పరిధిలో పార్టీ కార్యకమాలను చేస్తూ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామని వాటి పరిష్కారానికి పోరాడాతమని డప్పు దత్తసాయి పేర్కొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పంచలోహ విగ్రహ రథోత్సవం



**రామంతపూర్, మార్చి 21 (నిఘా న్యూస్):** పంచలోహ విగ్రహ ఆగమనం రామంతపూర్ పోచమ్మ దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పంచ వాద్యంతో భజన సంకీర్తనలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిగింది. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, ఉప్పల్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసచారి, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,రేవు నరసింహ, సంకూరి కుమార స్వామి ఊరే నాగేష్ గుప్తా, ఉలుగొండ నారాయణదాసు, మాస్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పడిగం నాగేష్, జ్ఞానేశ్వర్,కల్మకల్ల లింగం, తమ్మలి రవి, పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మైనంపల్లి



**మల్కాజిగిరి, మార్చ్ 21 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్‌లను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం కొంపల్లిలోని తన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం ఆర్ ఎఫ్ వరమన్నారు. తమకు ఆర్థిక సహాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, పిట్టల నాగరాజు, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వినోద్ యాదవ్, రామచందర్, సానాది శంకర్, మోహన్ రాజ్, షకీల్,చందు తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు



**ఉప్పల్, మార్చి 21 (నిఘా న్యూస్):** వేసవిలో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మూగ జీవుల కోసం తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. మనుషులతో సమానంగా మూగ జీవులను ప్రేమించాలన్నారు. శుక్రవారం ఉప్పల్ డివిజన్ లోని కూర గాయల మార్కెట్, తదితర ప్రాంతాల్లో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెటరినరీ డాక్టర్ రంజిత్, డాక్టర్ శ్రీనివాస్ రావు వెటరినరీ ఆఫీసర్, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, తుమ్మల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో 60 లక్షలతో అభివృద్ధి పనులు

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**తాండూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** బషీరాబాద్ గ్రామంలోని మరాఠీ గల్లీలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి బషీరాబాద్ గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారని, వారి సహకారంతో బషీరాబాద్ గ్రామంలో సి.సి రోడ్డు నిర్మాణ పనులు, మురుగు కాలువల నిర్మాణాల పనులు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా వీధులలో అభివృద్ధి పనులు చేయడంతో, దీర్ఘకాలిక సమస్యలు నెరవేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డికి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఫుట్ పాత్ పై ఆక్రమణలను తొలగించాలి

### బీజేవైఎం ప్రెసిడెంట్ పెబ్బేటి నాగార్జున



**పహాడీషరీఫ్, మార్చి 21 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీ ప్రధాన రహదారుల్లో ఫుట్ పాత్ పై ఆక్రమణలను, ఇరువైపులా దుకాణాల ముందు ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించాలని బీజేవైఎం ప్రెసిడెంట్ పెబ్బేటి నాగార్జున, జనరల్ సెక్రెటరీలు సుమిత్, గౌర మురళి, శ్రీనివాస్ ,బీజేపి వైస్ ప్రెసిడెంట్ సంతోష్ తదితరులు కమిషనర్ వెంకట్రావుకు, టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లో రోడ్లకు ఇరువైపులా దుకాణాల ముందు షెడ్లను ఏర్పాటు చేసుకోవడం, తినుబండారాలను విక్రయించడం కోసం ఫుట్ పాత్ లను ఆక్రమించడం చేస్తున్నారన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారుల్లో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. రద్దీగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమిషనర్, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంగపుత్ర యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షుడిగా రాకేష్

### తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు ధనరాజ్



**హైదరాబాద్, మార్చి 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అశోక్ నగర్ లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షుడిగా బోన్మేన్ రాకేష్, ప్రధాన కార్యదర్శిగా గుండు మహేందర్, సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడుగా కూర నాగేశ్వర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు ధనరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాద రాజేశ్వర్, రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు గులాబ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు నాగుల ప్రకాష్, యోజన చైర్మన్ ఎర్రబోయిన శశాంక్, రాష్ట్ర యువజన వర్కింగ్ అధ్యక్షుడు పూసరాజు దివిటి శ్రీకాంత్ రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

### ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

**పెబ్బేరు, మార్చి 21 (నిఘా న్యూస్):** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, వైద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే బీసీ రిజర్వేషన్ల బిల్లు తీసుకొచ్చిన విధంగానే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదింప చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు



బలహీన వర్గాలకు వెన్ను దండగ ఉంటుందనే విషయం బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుతో రుజువైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, వెంకటరమణ, ఆవుల కురుమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సత్యనారాయణ,పాతపల్లి రవీందర్ నాయుడు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల ముందు డస్ట్ బిన్ తప్పనిసరి

- లేని పక్షంలో జరిమానా కట్టాల్సిందే
- తిలక్ నగర్ లో జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్



**అంబర్ పేట, మార్చి 21 (నిఘా న్యూస్):** మీ షాపు ముందు జీహెచ్ఎంసీ అధికారులు చెప్పినట్లుగా సాలిడ్ డస్ట్ బిన్ పెట్టలేదా? ఇక మీరు జిహెచ్ఎంసికి జరిమానా కట్టాల్సిందే. మా షాపులో, ముందు ఎలాంటి చెత్త ఉండదు అనడానికి ఇప్పటినుండి వీల్లేదు. ఎందుకంటే ఎవరైనా ఏదైనా తినుకుంటూ మీ షాపు దగ్గరకు వచ్చి అక్కడ చెత్తవేయొచ్చు. మంచినీళ్లు తాగుతూ బాటిల్ పడేయవచ్చు. మరి ఆ చెత్త ఎక్కడ వేయాలి, అందుకే షాపు ముందు షాపు యజమాని తప్పనిసరిగా డస్ట్ బిన్లు పెట్టాల్సిందే. అంతే కాకుండా షాపుకు వంద మీటర్ల దూరం వరకు ఎలాంటి చెత్త లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఆ షాపు యజమానిదే. లేకుంటే దానికి కూడా జరిమానా కట్టాల్సి వస్తుంది. సీసీఎంఎస్ (కాంప్రెహెన్సివ్ చలాన్ మేనేజ్మెంట్ సిస్టం) యాప్ ద్వారా ఈ జరిమానాలు జిహెచ్ఎంసి అధికారులు తీసుకుంటున్నారు. ఎట్టకేలకు చెత్తను ఎక్కడపడితే అక్కడా రోడ్లపైన పడేయకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఈ పద్దతిని పాటిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నల్లకుంట డివిజన్ ఫీవర్ హాస్పిటల్,తిలక్ నగర్ రైల్వే బ్రిడ్జి, మెయిన్ రోడ్డు, గోల్నాక తాడి కంపౌండ్ వరకు ప్రతి దుకాణానికి వెళ్లి డస్ట్ బిన్ ఉందా, లేదా అనే విషయాన్ని అంబర్ పేట సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత తన సిబ్బందితో పరిశీలించారు. డస్ట్ బిన్ లేని దుకాణాదారుడికి రూ.1000 జరిమానా విధించి రసీదు అందజేశారు. ప్రతి దుకాణాదారుడు తమ షాపు వద్ద తప్పనిసరిగా డస్ట్ బిన్ ను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే దీనిపై దుకాణాదారులకు అవగాహన కల్పించినట్లు ఆమె చెప్పారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**ములుగు, మార్చి 21 (నిఘా న్యూస్):** జిల్లాలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు ములుగు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమై మధ్యాహ్నం 12.30 ని. లకు ముగిసింది. పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను 200 మంది ఇన్విజిలేటర్లు 21మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 21 మంది చీఫ్ సూపర్డెంట్లు,2 ఫ్లయింగ్ స్కాడ్ 4 రూట్ ఆఫీసర్ బృందాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ విధించారు. 200 మీటర్ల వరకు గుమ్మిగూడ వద్దని పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన గేట్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులను తనిఖీ నిర్వహించి పరీక్షాల్లోకి అనుమతించారు. పరీక్షా హాల్లోకి సెల్ఫోన్లు, ట్యాబులు పెన్ డ్రైవ్ బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచీలు, క్యాలిక్యులేటర్ వాలెట్ లకు అనుమతి లేకుండా నియంత్రించారు. ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రం, గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాల వద్ద స్థానిక ఎస్సై. తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 144 సెక్షన్ అమల్లో ఉండడంతో 200 మీటర్ల వరకు గుంపులు గుంపులుగా గుమ్మిగూడవద్దనిఎస్సైతెలిపారు. పరీక్షకేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. కాగా పదో తరగతి పరీక్షలు మొదటి రోజు తెలుగు పరీక్ష తో ప్రారంభమై ప్రశాంతంగా ముగిశాయి.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తో అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ డి. సుప్రియ



**హైదరాబాద్, మార్చి 21 (నిఘా న్యూస్):** హెచ్.పి.వి.వైరస్ ద్వారా గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ సంక్రమిస్తుందని, వైద్య పరిభాషలో దీనినే సర్వేకల్ క్యాన్సర్ అంటారని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ డి. సుప్రియ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి వైద్య విభాగానికి వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, బాలికలకు తనతో పాటు, తదితర ప్రసూతి వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రావడానికి కారణాలు తెలిపారు. కుటుంబ నియంత్రణ పాటించకపోవడం, ధూమపానం చేయడం, తక్కువ వయసులో లైంగికంగా పాల్గొనడం, అధిక మందితో లైంగిక సంబంధాలు కలిగి ఉండడం, హెచ్ఐవి వ్యాధి సోకిన వారిలో రోగ నిరోధక శక్తి తక్కువ ఉంటుంది కావున తదితర కారణాలు తెలిపారు. లక్షణాలు అధిక రక్తస్రావం కావడం, ఆకలి లేకపోవడం, కారణం లేకుండానే బరువు తగ్గడం, నెలసరి ప్రక్రియలో మధ్యలోనే రక్తస్రావం కావడం, తెల్ల బట్ట, భార్యాభర్తలు లైంగికంగా పాల్గొన్నప్పుడు నొప్పి రావడం, రక్తస్రావం కావడం, నడుమునొప్పి తదితర లక్షణాలను వివరించారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక దశలోనే ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గం అని హితవు పలికారు. ప్రాథమిక దశలోనే డాక్టర్లను సంప్రదిస్తే ప్యాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించి, వ్యాధి స్థాయిని బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాథమిక దశలోనే డాక్టర్లను సంప్రదించడం వలన ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాధిని పూర్తిగా తగ్గించడానికి కృషి చేస్తామని మహిళలకు భరోసా కల్పించారు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం వ్యాధి తీవ్రత పెరుగుతుంది కావున శస్త్ర చికిత్సలో భాగంగా (సర్జరీ) వ్యాధి తీవ్రత స్థాయిని బట్టి కీమోథెరపీ, రేడియో థెరపీ, ఇమ్యూనో థెరపీ చేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు. నివారణ మహిళలు ప్రతి మూడు సంవత్సరాలకు ప్యాప్ స్మియర్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. 45 సంవత్సరాలలోపు మహిళలు హెచ్ పి వి సూదులు రెండు డోస్లు తీసుకోవాలని కోరారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు సురక్షితమైన లైంగిక పద్ధతులు పాటించాలి. 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసులో లోపు ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. సరైన వయసులో లైంగికంగా పాల్గొనడం శ్రేయస్కరం అన్నారు. ఆరోగ్య నియమావళి పాటించి మహిళలందరూ వారి ఆరోగ్యాలను సురక్షితంగా కాపాడుకుంటారని ఆకాంక్షించారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కళశ పూజ



**బాలాపూర్, మార్చ్ 21 (న్యూస్ నిఘా):** జిల్లెల్ గూడ న్యూస్ గాయత్రి నగర్ లోని శ్రీ శారద లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సప్తమ వార్షికోత్సవాలలో రెండవ రోజులో భాగంగా శ్రీ శ్రీ మహా స్వామి వారి ఆధ్వర్యంలో బ్రహ్మ కళాభిషేక మహా పూజ, పూర్వంగ అభిషేకం, మంగళహారతి, రథశుద్ధి, సుముహూర్తంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథారోహ మహోత్సవం జరిగింది. అనంతరం శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామి వారితో పాల్గొన్న పురాణ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ కురివి గోపి కృష్ణ శర్మ అనుగ్రహ భాషణం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన అర్చకులు దీక్షితులు, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్ భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, ఈ వి సత్యనారాయణ, ఐ భాస్కర్ ఆలయ కమిటీ సభ్యులు, 20వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు వంటేరు రెండు సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల ఎమ్మెల్యే మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ అకాల మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు శుక్రవారం అన్నారు. మంత్రి ఫరూక్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ఆమె మృతికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంతాపం తెలిపారు.

*-నంద్యాల, మార్చి 21 (నిఘా న్యూస్):*

## గజ్వేల్ బీఎస్పీ అధ్యక్షునిగా కొమ్ము చంద్రం



**తూప్రాన్, మార్చి 21 (నిఘా న్యూస్):** గజ్వేల్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలో జిల్లా కార్యదర్శి కొండనోళ్ళ నరేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకట్ జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్ లు హాజరయ్యారు. ముఖ్య అతిథి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని గ్రామ బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామాన బలపరుస్తూ స్థానిక సంస్థ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచే విధంగా నాయకులు అందరూ సన్నద్ధం కావాలని ఆదిశగా నిరంతరం ప్రజల్లో ఉండి, ప్రజల సమస్యల పైన పోరాడుతూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గ నూతన అధ్యక్షునిగా కొమ్ము చంద్రంను జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, రాష్ట్ర కమిటీ నాయకుల జిల్లా కమిటీ సమక్షంలో నియమించడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, కోశాధికారి ఆశని కనక ప్రసాద్, మార్కుక్ మండల ఉపాధ్యక్షులు తెడ్డు నవీన్, నాగరాజు, బీవీఎఫ్, పరమేష్, బివిఎఫ్, ప్రసాద్ మౌర్య, కోడిసెల రవి, నాగులపల్లి నరేష్, కొండనోళ్ళ ప్రవీణ్, గణేష్, నవీన్ యశ్వంత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ ను కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, మార్చి 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు అసెంబ్లీ చాంబర్ లో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్, విశ్వకర్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటాచారి, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి తదితరులు ఘనంగా సీఎంను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు

### కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



**మల్కాజిగిరి, మార్చ్ 21 (నిఘా న్యూస్):** గౌతంనగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటు న్నట్లు కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ చెప్పారు. శుక్రవారం ఆమె, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ లోని డివిజన్ పరిధి లోని న్యూ వెంకటేశ్వర నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా పాడైపోయిన పవర్ బోరు కు తన సొంత డబ్బులతో మరమ్మతులు చేయించి, పవర్ బోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో కాలనీ వాసుల సలహాలు, సూచనల మేరకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు. న్యూ వెంకటేశ్వర నగర్ లో బాక్స్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రేషన్ డీలర్ మృతి



**పెబ్బేరు, మార్చి 21 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో జూరాల కాలువ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని చెలిమిల్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ హనుమంతు(59) అక్కడికక్కడే మృతిచెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో పైపులైన్ వాల్వ్ నుండి మంచినీరు లీకేజ్ అవుతున్నట్లు స్థానిక ప్రజలు కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ శుక్రవారం జలమండలి అధికారులతో కలిసి అ ప్రాంతాన్ని సందర్శించారు. యుద్ధ ప్రాతిపదికన కార్పొరేటర్ సిబ్బందితో పైప్ లైన్ లీకేజీకి మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రదీప్,వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక ప్రజలు భాషా,శ్రీనివాస్, డాన్ రెడ్డి,శంకర్, యాదయ్య, మధు, సంతోచారి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, మార్చ్ 21 (నిఘా న్యూస్):*

## నేడు వెంకటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం

### ఉత్సవాలలో భాగంగా అన్నదానం, బండలు ఎత్తే పోటీలు





**బెల్లంకొండ, మార్చి 21 (నిఘా న్యూస్):** మండలంలోని బెల్లంకొండ నాగిరెడ్డిపాలెం గ్రామాల మధ్య కొండపై కొలవై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 46వ తిరునాళ్ల మహోత్సవం. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారికి కృపకు పాత్రులు కాగలరు. అనంతరం ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త భూక్యా గోపాల్ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం జరుగును. సాయంత్రం 3 గంటలకు బండ ఎత్తు పందెం జరుగును. మొదటి బహుమతి (5116) రెండవ బహుమతి( 3116) మూడవ బహుమతి (2016) అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోలాట కార్యక్రమం జరుగును.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### గ్రామ పార్టీ అధ్యక్షుడు కోమటిగుంట ఇబ్రహీం



**బెల్లంకొండ, మార్చి 21 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు కోమటిగుంట ఇబ్రహీం ఆధ్వర్యంలో శుక్రవారం మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్, గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, మాజీ సర్పంచ్ సయ్యద్ జాని,జబ్బర్ తెలుగు యువత అబ్దుల్ సలాం, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం

### యాదాద్రి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్



**మోత్కూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** మోత్కూర్ ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ మండలాన్ని సందర్శించారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్ లైన్ ఎన్నికల్లో గెలుపొందిన మండల అధ్యక్షులను కలిసి దిశా నిర్దేశాలను తెలిపారు.వారు శుక్రవారం మోత్కూరు మండల కేంద్రంలో సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులకు మోత్కూర్ మండలంలో పార్టీ స్థితిగతులను తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెండాలు వేరైనా..

# మహేశ్వరంను ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు కలిసి రండి

### అమీర్పేట్ పద్మావతి గార్డెన్ లో భారీ బహిరంగ సభ నిర్వహించిన జేఏసీ




**మహేశ్వరం, మార్చి 21 (నిఘా న్యూస్):** జెండాలు వేరైనా మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేంత వరకు కలిసికట్టుగా ఒకే అజెండాపై పోరాటం చేస్తామని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి అన్నారు. జేఏసీ అఖిలపక్ష సమావేశం అమీర్పేట్ పద్మావతి గార్డెన్ లో భారీ బహిరంగ సభ ను జే ఏ సీ చైర్మన్ రఘుపతి అధ్యక్షతన నిర్వహించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి, బి.ఆర్.ఎస్, కమ్యూనిస్టు, బీఎస్పీ నాయకులు ఇతర మేధావులు రాజకీయ నాయకులు అందరూ మహేశ్వరం ప్రతి గ్రామం నుండి అన్ని పార్టీల మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్స్ ప్రతి ఒక్కరూ మహేశ్వరం అమీర్పేట్ పద్మావతి గార్డెన్లో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలను కూడా ఫోర్త్ సిటీలో విలీనం చేస్తూ మరొక ప్రత్యేక జీవో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయానికి అందరూ అన్ని పార్టీల నాయకులు అన్ని పార్టీల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అందరు కూడా పనిచేయాలని తుమ్మలూరు మొబత్ నగర్ ఆమనగలు మన మహేశ్వరం దగ్గర ఉన్న తుమ్మలూర్ మొబత్ నగర్ కలపడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మన మహేశ్వరం శంషాబాద్ ఎయిర్పోర్ట్ కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరంను ఫ్యూచర్ సిటీలో కలపకుండా ఎక్కడో ఉన్న ఆమనగల్లును కలపడం సరికాదని కాబట్టి మనమందరము ఒక నిర్ణయానికి వచ్చి మన మహేశ్వరం ను కాపాడుకోవడానికి ఏ ఉద్యమానికైనా సిద్ధం కావాలి అని పార్టీలు జెండాలను పక్కనపెట్టి అందరం ఒక ఐక్యవేదిక ఏర్పాటు చేసి నేటి తరం కాకుండా మన పిల్లలు కోసం ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి మోహన్ రెడ్డి మల్లేష్ యాదవ్ టి యాదయ్య కే జంగయ్య యాదవ్ ఏ రాజు నాయక్. వీ యాదగిరి గౌడ్ కే మనోహర్ నందిగామ నరసింహ మాధవచారి మిద్దె సుదర్శన్ రెడ్డి ఉప సర్పంచ్ నరసింహ రాఘవేందర్ రెడ్డి దత్తు నాయక్ ఆవుల యాదయ్య హనుమ గళ్ళ చంద్రయ్య మునగపాటి నవీన్ స్వర్ణ గంటి ఆనందం సిపిఎం రవికుమార్ అందె నాయక్ లచ్చనాయక్ ఆంగోత్ గోపాల్ నాయక్ మోహన్ రెడ్డి. రవి నాయక్ సురేందర్ రెడ్డి పందు నాయక్ రాయప్ప రమేష్ దోమ శ్రీనివాస్ రెడ్డి ఎర్ర చంద్రమోహన్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉండేశ్వర పురంలో నా కార్యకర్తలు,నా కుటుంబం

### నాయకులు,కార్యకర్తలకు ధైర్యం చెప్పిన జక్కంపూడి రాజా



**కోరుకొండ, మార్చి 21 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలబడి ప్రజల పక్షాన పోరాడుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శుక్రవారం సీతానగరం మండలం ఉండేశ్వర పురం,వెదుళ్లపల్లిలో పార్టీ నాయకులు కార్యకర్తలతో నా కార్యకర్తలు నా కుటుంబ కార్యక్రమంలో జక్కంపూడి రాజా పాల్గొని పార్టీ బలోపేతం కోసం సమీక్షించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిది ప్రతినిత్యం ప్రజా పక్షమేనని ఆయన అన్నారు.అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు. ఆ తర్వాత మహిళలు, రైతులు, కూలీలు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాలను మోసగించారన్నారు. నిరుపేదల ఆరోగ్య సంజీవనిగా మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయాల్సిన ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ కార్యకర్త లకు అండగా ఉంటామన్నారు. సమస్య ఏదైనా ప్రజల పక్షాన నిలబడి వైఎస్ఆర్సిపి పోరాడు తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# మల్కాజ్గిరిలో చక్రం తిప్పుతున్న చైన్ మెన్

- ఎప్టిఎల్లో ఉన్నా డోంట్ కేర్
- నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వకాలు ఆపై అంతస్తులు
- సెలవులో ఉన్నా లావాదేవీలు యధాతథం





**మల్కాజిగిరి, మార్చ్ 21 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్ మెట్, మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు సెల్లార్లు, జోరుగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతు లకు మించి అదనపు ఫ్లోర్లతో నిర్మాణాలు చేపడుతున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పాటు నిర్మాణదారు లు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ఇదే అదనుగా అధికారులు, చైన్ మెన్ అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి దండుకుంటూ రెండు చేతులా సంపాదిస్తూ తమ జేబులు నింపుకుంటున్నా రని బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిహెచ్ఎంసి ఆదాయానికి అధికారులు, చైన్ మెన్ లు గండి కొడుతున్నా ఉన్నతా ధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. నిర్మాణదారులు ఎలాంటి సెట్ బ్యాక్ లు, డివియేషన్స్ లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి బిల్డర్ సొమ్ము చేసుకుంటున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం,అటువంటి అక్రమ చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎప్పుడైనా ఏదైనా పత్రికలలో లేదా మీడియాలో అక్రమ నిర్మాణాలపై కథనాలు వెలువడితేనే మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తారని, నిర్మాణదారుల నుంచి లక్షల్లో అమ్యామ్యాలు వసూలు చేసుకొని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తుం టారని వీరిపై ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మల్కాజిగిరి సర్కిల్ పై దృష్టి సారించి అక్రమ నిర్మాణాల ను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఎక్కడా చూసినా అక్రమ నిర్మాణాలు దీనికి వత్తాసు పలుకుతున్నది చైన్ మెన్ మహమ్మద్ అని తెలుస్తోంది. ఎవరైనా కంప్లైంట్ ఇస్తే, నాకు పై అధికారులు పని చెప్పారంటూ చెప్పుకుంటూ, పాత బిల్డింగ్ దగ్గర వసూళ్ళ రాజగా మారాడని చైన్ మెన్ మహమ్మద్ పై ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు చెప్పకుండా తన ఇష్టానుసారంగా బ్రోకర్లు చెప్పిన మాటలు వింటూ, ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన అక్కడ వెంటనే వాలిపోతాడు ఇతను చేసిన పనులకు కొన్ని నెలలు విధుల నుండి తొలగించారు. అయినా అతను తీరు మారలేదని కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ నిర్మాణాలలో సవతి తల్లి ప్రేమ చూపుతాడని, అమ్యామ్యాలు రాకుంటే నోటీసులు జారీ చేయిస్తాడని, దండిగా వసూలైన తర్వాత అధికారులు ఎవరూ అక్రమ నిర్మాణాలు వంక కన్నెత్తి కూడా చూడకుండా చైన్ మెన్ జాగ్రత్తలు తీసుకుంటాడని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఇది అంతా న్యాక్ ఇంజనీరింగ్ సెక్షన్ వాళ్ళ చేతుల మీదులుగా నడుస్తున్నదని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ వివరణ అక్రమ నిర్మాణాలపై తమకు ఫిర్యాదు అందితే పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బిక్కేరు వాగుపై డబల్ బ్రిడ్జిని నిర్మించాలి: సిపిఎం



**మోత్కూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** మోత్కూర్ బిక్కేరు వాగు బ్రిడ్జి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ మోత్కూరు బిక్కేరు వాగు పై నిర్మించిన వంతెన సుమారు 38 సం.రాల క్రితం నిర్మించారు. ఆనాటి రామన్నపేట ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి,స్థానిక నాయకులు,రాజ్యసభ సభ్యుడు కల్వల ప్రభాకర్ రావు,అప్పటి హోంశాఖ మంత్రి మాధవ రెడ్డి చొరవతో బిక్కేరు వాగుపై వంతెన నిర్మించడం జరిగినది.కానీ కాలానుగుణంగా వంతెనపై రవాణా,వాహనాల రద్దీ పెరగడంతో, ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకున్న వంతెన ప్రమాదకరంగా మారింది.వంతెన వెడల్పు తక్కువగా ఉండడంతో ఒకే సారి రెండు వాహనాలు ఎదురెదుగా వెళ్ళే అవకాశం లేక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పాదాచారులు,రాత్రి వేళ పోలాలకు వెళ్ళే రైతులు అవస్థలు పడుతున్నారు. రెండు ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాలకు రాకపోకలకు సులువైన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై బిక్కేరు వాగుపై ఉన్న వంతెనను నేటి కాలానికి అనుగుణంగా, అధునాతనంగా హై లెవల్ వంతెనను నిర్మించాలని, తక్షణమే ప్రభుత్వము స్పందించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, సిపిఎం పార్టీ టౌన్ నాయకులు కూరపాటి రాములు,మెతుకు అంజయ్య,కందుకూరి నర్సింహా,కూరెళ్ల నరేష్, సావిత్రమ్మ,గుండు లక్ష్మీ,ఎండి తహేర,నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హిమాయత్ నగర్ డివిజన్ లోని విఠల్ వాడిలో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం పర్యటించారు. విటల్ వాడిలో త్రాగునీరు సమస్య ఉందని తెలుసుకున్న కార్పొరేటర్ అక్కడికి వెళ్లి పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, అనిల్ ముదిరాజ్, సందీప్, జగదీష్ పాల్గొన్నారు.

*-హిమాయత్ నగర్, మార్చ్ 21 (నిఘా న్యూస్):*

## బాల్య మిత్రునికి నగదు సాయం



**మోత్కూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** బాల్య మిత్రుడు తండ్రి చనిపోతే కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి మిత్రులు. వివరాల్లోకి వెళ్తే మోత్కూర్ లోని నిరుపేద కుటుంబం ఐనా గుంటి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా,ఆయన చిన్న కుమారుడు ఉపెందర్ మిత్రులు 2005-06 ఎస్.ఎస్.సి.బ్యాచ్ అందరు శుక్రవారం రూ.20 వేలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రాజశేఖర్,ఎడ్ల యాకు,ఆళ్ల సోమేష్,కూరల చంద్రశేఖర్, బోయినపల్లి అనిల్, మల్లబోయిన మహేష్, మల్లెపాక నరేష్, బొంగపట్ల మహేష్, బి.వెంకటేష్, కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

### వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



**పెబ్బేరు, మార్చి 21 (నిఘా న్యూస్):** చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామ పెద్దచెరువు భూ నిర్వాసితులకు జూరాల అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు జూరాల కార్యాలయం దగ్గర వినతిపత్రం అందజేశారు. వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత 25 ఏళ్ల నుంచి పేద ప్రజల భూములు చెరువులో మునకకు గురై పంటలు పండడం లేదన్నారు .చెరువు నీటికి పొలాలు మునిగిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు.


## కళ కళ కోసంకాదు.. కళ ప్రగతి కోసం ప్రజల్లో మార్పు కోసం

### పాటిమట్లలో నేడు ప్రజా నాట్యమండలి చైతన్య యాత్ర



**మోత్కూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** ఈ నెల మార్చి 22 న పాటిమట్ల గ్రామంలో జరిగే ప్రజా చైతన్య కళా యాత్రను రాజకీయాలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య కోరారు. శుక్రవారం పాటిమట్లలో జరిగిన గ్రామ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రజా నాట్యమండలి "కళ కళ కోసంకాదు,కళ ప్రగతి కోసం ప్రజల మార్పు కోసం ప్రజల బాధలను, కష్టాలను కళా రూపాల్లో అనునిత్యం ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించే పాలక వర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలిచి ముందుకు సాగుతుందని అన్నారు.ప్రజల్లో ఉన్న అంద విశ్వాలను సామాజిక అసమానతలను రూపుమాపుతూ, నిత్యం పాటే ప్రజలగొంతుకై ముందుకు సాగుతున్నదని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలని, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేసి,గెలచి గద్దెనెక్కి మనల్ని దోచుకునే స్వార్థపరులను ఓడించెందుకు గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాలలో ప్రజా చైతన్య కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు,కురిమేటి సోమయ్య,అన్నవరం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**అరకు, మార్చ్ 21 (నిఘా న్యూస్):** ముంచంగిపుట్టు మండలంలోని సామాజిక ఆసుపత్రిని శుక్రవారం మధ్యాహ్నం జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర తో కలిసి అరకులోయ ఎమ్మెల్యే రేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన అనంతరం రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాల గురించి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఎమ్మెల్యే డాక్టర్లను ఆదేశించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**వరంగల్, మార్చి 21 (నిఘా న్యూస్):** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖాజీపేట దర్గాలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో మేయర్ గుండు సుధారాణి చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 7 ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు




**కరీంనగర్ రూరల్, మార్చి 21 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ డివిజన్ లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం కరీంనగర్ రూరల్ ఏ ఎస్ పి శుభం ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. వీరి వెంట రూరల్ సిఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది తదితరులున్నారు.

## వివాహిత అదృశ్యం



**మేడిపల్లి, మార్చి 21 (నిఘా న్యూస్):** వివాహిత అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పానుమాటి పరశురాం ఏడు సంవత్సరాల క్రితం తిరుమలగిరి గ్రామం నల్లగొండ జిల్లా నుండి బోడుప్పల్ కి వలస వచ్చి తన కుటుంబంతో సిద్ధి వినాయకనగర్ లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 19న తను ఎప్పటిలానే పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా తన భార్య సౌజన్య (23) కనిపించక పోవడంతో వెంటనే తన భార్యకు ఫోన్ చేయగా తను యాదగిరిగుట్టకు వెళ్లి వస్తానని చెప్పి ఇప్పటి వరకు తిరిగి రాలేదని తెలిపారు. మరల ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో భర్త ఫిర్యాదు చేశాడు. వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

## బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయవద్దు

### నల్లకుంట కార్పొరేటర్ అమృత



**నల్లకుంట, మార్చ్ 21 (నిఘా న్యూస్):** స్వచ్ ఆటోల్లోనే ప్రజలు చెత్త వేయాలని, బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయ్యరాదని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. డివిజన్లోని గోల్నాక కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో సర్కిల్ ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ హేమలతతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దుకాణదారులకు డస్ట్ బిన్ల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. దుకాణదారులు తమ షాపుల్లోని చెత్తను వేయడానికి తప్పనిసరిగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని, లేదంటే జరిమానా విధిస్తారని చెప్పారు. అలాగే ప్రజలు చెత్తను ఎక్కడంటే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటోలకు అందించాలని సూచించారు.

# పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టరు గౌతమ్



**శామీర్ పేట, మార్చి 21 (నిఘా న్యూస్):** శుక్రవారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం. దుండిగల్ మండలంలోని శుక్రవారం మల్లంపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు సౌకర్యాలు ఉన్నాయా అని ఎంఈఓను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని కలెక్టరు తెలిపారు. అదే విధంగా స్కూలులో ఎంత మంది విద్యార్థులున్నారని, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులు ఉన్నాయా అని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. దుండిగల్ మండలంలో మొత్తం ఎన్ని ఉన్నత పాఠశాలలు ఉన్నాయని అడిగారు. కంప్యూటర్ ల్యాబ్ ను రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసారని ఎంఈఓ తెలుపగా, ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయని, ఇన్ స్ట్రక్టర్ ఉన్నారా అని అడిగారు. విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు ఏవిధంగా నిర్వహిస్తున్నారని కలెక్టరు ప్రశ్నించగా, వారానికి రెండు క్లాసుల చొప్పున ప్రతి సెక్షన్ వారికి కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నామని ఎంఈఓ బదులిచ్చారు. అనంతరం శామీర్ పేట మండలంలోని తూంకుంటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టరు సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని కలెక్టరు తనిఖీ చేసారు. కలెక్టరు స్కూల్ యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో దుండిగల్ తహాసీల్దారు స మతీన్, శామీర్ పేట తహాసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు


### ఏకాగ్రతతో మంచి మార్కులు సాధించాలి: హెచ్.ఎం.రాంబాబు



**అశ్వారావుపేట, మార్చ్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణాలో పగడ్బందీగా పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో అశ్వరావుపేట మండలం ఏ హెచ్ ఎస్ పెదవాగు ప్రాజెక్ట్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు హెచ్ఎం రాంబాబు ఏకాగ్రతతో మంచి మార్కులు సాధించాలని,ఆల్ ది బెస్ట్ చెప్పారు. అశ్వారావుపేట మండలంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎస్ఐ యయాతి రాజు తనిఖీ చేశారు. సున్నంబట్టి స్కూల్, అశ్వారావుపేట గర్ల్స్ హై స్కూల్, అశ్వారావుపేట జడ్.పి.హెచ్.ఎస్ లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అలాగే పరీక్షల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ పరిక్షల కొనసాగుస్తున్న తీరు పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎస్ఐ యయాతి రాజు మాట్లాడుతూ పరీక్ష నియమాల ప్రకారం తగు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగు ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంల చుట్టుపక్కల ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ షాప్స్ ముసివేశామని, పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీలు ఏర్పాటు పరీక్ష జరుగుతున్న సమయంలో సెక్షన్ 144 అమలులో ఉంటుందని, అనవసరంగా ఇద్దరు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు పరీక్ష కేంద్రం చుట్టుపక్కల గుమ్మిగూడ కూడదని అనుమానాస్పదంగా కనిపించిన పరీక్షా నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. అనఅధికార వ్యక్తులకు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశం లేదని వీటిని పర్యవేక్షించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ సిబ్బందిని నియమించామని, పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

# రెండున్నర ఎకరాల సుబాబుల తోట దగ్ధం

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న బాధితులు



**మధిర, మార్చి 21 (నిఘా న్యూస్):** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక లోపంతో ట్రాన్స్‌ఫార్మర్ నుండి నిప్పురవ్వలు ఎగసిపడి పక్కనే ఉన్న సుబాబుల తోటకి అంటుకొని సుమారు రెండున్నర ఎకరాలు తోట దగ్నం అయిన ఘటన మండలంలోని దెందుకూరు గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది.మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన రైతు అయితం ప్రసాద్ కి చెందిన సర్వే నెంబర్ 44/ఇ మరో రైతుకి చెందిన సుబాబుల్ తోట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక లోపం కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ నుండి నిప్పురవ్వలు ఎగసి సుబాబుల తోటలో పడటంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.మంటలు అదుపు కాకపోవడంతో స్థానికుల సమచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశారు.సుమారు రెండున్నర ఎకరాల మేర మంటలు వ్యాపించడంతో తోట దగ్నమై రూ. 3 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగానే సుబాబుల తోట దగ్నం అయినదని ఆరోపించారు.ఎన్నోసార్లు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ఇక్కడి నుంచి తీసివేయాలని చెప్పిన అధికారులు పట్టించుకోలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి తీవ్ర నష్టం కలిగిందని ఈ నష్టాన్ని విద్యుత్ శాఖ భరించాలని ఆయన కోరారు.మరోసారి ఇటువంటి ప్రమాదం జరగకుండా ఇక్కడ నుండి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తీసివేయాలన్నారు.

# కలుషిత నీటిలో స్నానం చేస్తున్న భక్తులు





- పుణ్యం మాట దేవుడెరుగు, రోగాలు తథ్యం అంటున్న భక్తులు
- మహిళా భక్తులకు తీరని అవమానం,
- భక్తులకు శాపంగా మారిన శ్రీ మఠం అధికారం నిర్లక్ష్యం

**కర్నూలు, మార్చ్ 21 (నిఘా న్యూస్):** శ్రీరాముడు పాదం మోపిన ధన్య భూమి, శ్రీకృష్ణార్జునులు కొలువైన కర్మభూమి, ప్రహ్లాద రైలు యజ్ఞం చేసిన వేద భూమి, శ్రీ రాఘవేంద్ర స్వామి జీవ సమాధి అయినటువంటి పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో, రాఘవేంద్ర భక్తుల బాధలు జర చూడవా అని వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే భక్తులు వేడుకుంటున్నారు. అంతేకాకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి పవిత్ర స్నానం చేసిన తుంగభద్ర నదిలో భక్తులు స్నానానికి వెళితే డ్రైనేజీ నీటిలో మురికి నీటిలో స్నానాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని భక్తులు అంటున్నారు. ఒకపక్క రాగ సుధా దగ్గర డ్రైనేజీ నీరు తుంగభద్ర నదిలో కలుస్తున్న, తుంగభద్ర నదిలో స్నానం చేయడానికి భక్తులు ఆసక్తి చూపుతున్న, భక్తులు భక్తి భావం లో వారికి తెలియకుండా స్నానాలు చేస్తున్న, శ్రీ మఠం అధికారులు నిర్లక్ష్యం భక్తులకు శాపంగా మారిందని గ్రామ ప్రజలు అంటున్నారు. అలాగే మహిళా భక్తులకు స్థానపు ఘట్టాలు లేకపోవడం, కనీసం మహిళా భక్తులకు బట్టలు మార్చుకోవటానికి వసతి కల్పించని శ్రీమఠం అధికారులు మహిళా భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కోనేటి పనులు పూర్తి అయ్యేంతవరకైనా, స్థానానికి వెళ్లిన భక్తుల మహిళలకు భక్తులకు, పైపులం ద్వారా నీరు నాడు ఇచ్చినా, నేడు నిరుపయోగంగా మారాయని అయినా, పట్టించుకునే నాధులే కరువయ్యారని భక్తులంటున్నారు. అంతేకాకుండా శ్రీ మఠం సముదాయాలు, కార్ పార్కింగ్, అందని ద్రాక్షగా మారాయని, కోట్లల్లో శ్రీ మఠమునకు ఆదాయం వచ్చినా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా శ్రీ మఠం పీఠాధిపతులు స్పందించి రాఘవేంద్ర స్వామి భక్తుల మహిళల గౌరవాన్ని కాపాడాలని భక్తులు కోరారు.

# రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా దొండపాటి, కొండపర్తి




**ఖమ్మం, మార్చి 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు ఎన్నికయ్యారు. ఈనెల 20న వైరాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది. 19 మంది ఆఫీస్ బేరర్లు, 71 మంది జిల్లా కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.గతంలో అధ్యక్ష,కార్యదర్శులుగా పనిచేసిన దొండపాటి రమేష్,కొండపర్తి గోవిందరావులు తిరిగి ఎన్నికయ్యారు.కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించిన దొండపాటి రమేష్ విద్యార్థి యువజన సంఘాలలో పనిచేశారు.కొణిజర్ల నుండి రికార్డు మెజార్టీతో జెడ్పిటిసిగా ఎన్నికయ్యారు.సిపిఐ జిల్లా కౌన్సిల్గా పనిచేస్తున్న రమేష్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి.కొండపర్తి గోవిందరావు చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించారు.విద్యార్థి, యువజన సంఘాల్లో పనిచేసిన ఆయన గత పంచాయతీ ఎన్నికల్లో రాఘవాపురం నుంచి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు.మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా పనిచేశారు.రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్,గోవిందరావు లు మాట్లాడుతూ, వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షులుగా ఏపూరి రవీంద్రబాబు,కార్యనిర్వహక అధ్యక్షునిగా కూచిపూడి రవి,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జక్కుల రామారావు, ఉపాధ్యక్షులుగా అమరనేని వీరభద్రం, బానోత్ రాంకోటి, భాస్కర్, శ్రీనివాస్,పాసంగుల చందర్రావు,చావా మురళి, నల్లమోతు నర్సింహారావు లు ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా మిడికంటి వెంకటరెడ్డి,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,ఏలూరి భాస్కర్,బాగం ప్రసాద్, మందడపు రాణి,బానోత్ రవి,మామిడి సుదర్శన్రెడ్డి, పి.వెంకటనర్సయ్య, కోశాధికారిగా దొబ్బల వెంగళరావు ఎన్నికయ్యారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వరంగల్, మార్చి 21 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు శుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల ధర్మారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు వైద్య శిబిరాన్ని పరిశీలించి వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు సిట్టింగ్ స్క్వాడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు వాచీలు కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా పత్రాలు జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

## స్వరరాగ వాహిని సాంస్కృతిక సంస్థ మూసివేత

**అంబర్ పేట, మార్చ్ 21 (నిఘా న్యూస్):** అనివార్య కారణాల వలన స్వరరాగ వాహిని కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ (రిజిస్టర్ నెంబర్ 745/2015) ను ఎల్బీనగర్ ను మూసీ వేసి కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఏం.దేవానంద్, జి.బాబురావు, కార్యవర్గ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. సంస్థ ప్రారంభించినప్పటి నుండి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు తెలిపారు. అనివార్య కారణాలు సమయభావం లేకపోవడం కారణంగా సంస్థను మూసివేస్తున్నట్లు వారు చెప్పారు. భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరగదని వారు తెలిపారు. ఈ సంస్థ పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే, కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

## అడవుల సంరక్షణ పై చైతన్యం పెరగాలి

### జాతీయ పర్యావరణ వేత్త ప్రొ.కె.పురుషోత్తం రెడ్డి పిలుపు




**హైదరాబాద్, మార్చి 21 (నిఘా న్యూస్):** అడవుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని జాతీయ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ), వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీలు అడవుల ప్రాముఖ్యతపై వివరించారు. డాక్టర్ ఊహ, టీసీసీ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయశ్రీ, కో-ఆర్డినేటర్ జి.నవీన్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అడవుల పరిరక్షణకై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు.

## రాంపల్లి డబుల్ ఇండ్లకు ప్రత్యేక బస్సు



**నాగారం, మార్చి 21 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి డబుల్ బెడ్రూమ్స్ కి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో బస్సు సౌకర్యం ఏర్పాటు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న పిల్లల భవిష్యత్తు దృష్టి లో పెట్టుకొని చెంగిచర్ల బస్సు డిపో నుండి బస్సు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో శాశ్వతంగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి సహకారంతో చెంగిచెర్ల బస్ డిపో డిఎం కవిత సహకారంతో రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ వరకు ఆర్టీసీ బస్సు వేయించినందుకు రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**నాగారం, మార్చి 21 (నిఘా న్యూస్):** విజయోత్సవ ర్యాలీ ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు పెద్దలు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొంటారు. నేటి శనివారం అనగా ఉదయం 9 గంటలకు రాంపల్లి చౌరస్తా సిగ్నల్ వద్ద దమ్మాయిగూడ పిఎస్ రావు నగర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతున్నందున్నారు. నాగారం మున్సిపల్, దమ్మైగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా నాగారం మున్సిపాలిటీ అండ్ దమ్మైగూడ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నల్లరాళ్ల అఖిలేష్ రెడ్డి, కందాడి శ్రవణ్ రెడ్డిలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పిలుపునివ్వడం జరిగింది.

# ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



**శామీర్ పేట, మార్చి 21 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో పసుపు, కారం, మసాలాల తయారీ కేంద్రాలు నిల్వ, విక్రయ కేంద్రాలపై, పలు రెస్టారెంట్లపై దాడులు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్, ఎస్. శ్రీషిక, పి.స్వాతి, ఎన్. జగన్నాథ్ లతో కూడిన బృందం మేడ్చల్ జిల్లా నందు గల కిష్టాపూర్ షామీర్ పేట్, సర్వే నెంబర్ 819, హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( సూర్య మసాలా స్పైసెస్), లో ఆకస్మిక తనిఖీలు జరపగా తనిఖీల్లో బయటపడ్డాయా హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ (సూర్య మసాలా అండ్ స్పైసెస్), ఐడీఏ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా తనిఖీ లో సంబంధిత రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ (సూర్య మసాలా %డ% స్పైసెస్) పరిశ్రమను తనిఖీ చేసింది. ఈ తనిఖీలో పలు ఆహార పరిరక్షణ ఉల్లంఘనలు గుర్తించబడ్డాయి. పరిశీలనలో గమనించిన అవకతవకలు వ్యత్యాసాలు ఇవీ: శుభ్రత పారిశుద్ధ్యం లోపం %-% మసాలాలు మసాలా పొడుల ఉత్పత్తి, నిల్వ విభాగాలలో తగిన విధంగా పరిశుభ్రత పాటించబడలేదు. లేబుల్ లోపాలు %-% మసాలా ఉత్పత్తిలో ఉపయోగిస్తున్న ముడి పదార్థాలపై తగిన లేబుల్ సమాచారం లేకపోవడం గమనించబడింది. నిబంధనలు పాటించని, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి.జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది.

# రామడుగు ఎస్సైగా కోదాటి రాజు



**రామడుగు, మార్చి 21 (నిఘా న్యూస్):** రామడుగు ఎస్సైగా కోదాటి రాజు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎస్సై శేఖర్ బదిలీపై వీఆర్ కు వెళ్ళగా, కరీంనగర్ టాస్క్ ఫోర్స్ లో పనిచేస్తున్న రాజు రామడుగుకు బదిలీ అయ్యారు.

# మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు: బాగం

## రైతాంగ వ్యతిరేక చర్యలను ఖండించండి

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




**ఖమ్మం, మార్చి 21 (నిఘా న్యూస్):** రైతాంగ వ్యతిరేక చర్యలను అవలంభిస్తూ న్యాయమైన డిమాండ్ల సాధనకు శాంతియుత మార్గంలో ఆందోళనలు నిర్వహిస్తున్న ఆందోళనా శిబిరాలను ధ్వంసం చేయడం, రైతులను అరెస్టు చేయడాన్ని యావత్ దేశం ఖండించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు కోరారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని మోడీ ప్రభుత్వానికి కూడా పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్నం చేశారు. అంతకు ముందు బైపాస్ రోడ్ లో ప్రధర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ, జగత్ సింగ్ వాల్ శాంతియుతంగా 56 రోజులు నిరాహారదీక్ష చేస్తే ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి దీక్షను విరమింపచేసిందని గుర్తుచేశారు. శంభూ, కలవరీ ప్రాంతంలో పంజాబ్, హర్యాన ప్రభుత్వాలు హింస్మాతక చర్యలకు పాల్పడి బొల్డోజర్లతో దీక్షా శిబిరాలను ధ్వంసం చేశాయని హేమంతరావు తెలిపారు. నల్లచట్టాల రద్దు హామీనాడే మద్దతుధరపై కూడా హామీ ఇచ్చారని ఇప్పటికి 6 సార్లు చర్చలు జరిపినా మద్దతు ధరుపై ప్రభుత్వం తెల్చలేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభించడంలో అన్ని ప్రభుత్వాలది ఒక్కటే దారి అని శంభూ, కలౌరి ఘటన రుజువు చేసిందన్నారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ పరం చేసే క్రమంలోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ముమ్ముందు ఈ ప్రభుత్వానికి రైతాంగ పోరాటాల విలువ ఏమిటో చూపాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన గత ప్రభుత్వాలు ఏమయ్యాయో ఇప్పటి పాలకులు పునరకు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు రైతు సంఘం నాయకులు కూచిపుడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోత్ రామ్కోటి, ఏలూరి భాస్కర్రావు, బానోత్ రవి, పగిడిపల్లి ఏసు, తాటినిర్మల, యానాలి సాంబశివరెడ్డి, మద్దోజు శ్రావణ్, పదిమిల వెంకటనర్సయ్య, పోటు పూర్ణచందర్రావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాలల ఛలో తిరుపతి సింహగర్జన వాయిదా




**తిరుపతి, మార్చి 21 (నిఘా న్యూస్):** రాయలసీమ మాలల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 23న తిరుపతి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో తలపెట్టిన భారీ స్థాయి మాలల సింహ గర్జనను పర్మిషన్ రద్దు కారణంగా సింహ గర్జన సభను వాయిదా వేస్తున్నట్లు రాయలసీమ జేఏసీ గౌరవాధ్యక్షులు అశోకరత్న తెలిపారు. శుక్రవారం స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరి నేతల రాజకీయ లబ్ధి ఆకాంక్షతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ వర్గీకరణను తెరపైకి తెచ్చిందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా చేపడుతున్న ఈ వర్గీకరణతో దళితులకు పూర్తిస్థాయిలో రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు పాలకులు కుట్ర పూర్వితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుపతిలో నిర్వహించనున్న రాయలసీమ స్థాయి మాలల సింహగర్జనకు ఫిబ్రవరి 7వ తేదీన అవసరమైన గ్రౌండ్ ను ఇస్తూ మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ కల్పించడం జరిగిందన్నారు. అయితే ఈ సభకు లక్షలాదిమంది తరలి రారున్నారన్న ఇంటలిజెన్స్ సమాచారంతో గ్రౌండ్ లో తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ కలెక్టర్ లు కమిషనర్ కు సూచించానన్నారు. ఈ మేరకు కమిషనర్ సింహ గర్జన సభ గ్రౌండ్ కు పర్మిషన్ రద్దు చేస్తూ 20వ తేదీ గురువారం కమిషనర్ ప్రకటించారని తెలియజేశారు. ఈ మేరకు రాయలసీమలోని యావత్ మాలలు మేధావులు ఉద్యోగులు ఈ పర్మిషన్ రద్దు విషయాన్ని గుర్తించి, చలో తిరుపతి కార్యక్రమానికి రావద్దని పిలుపునిచ్చారు. మాలల సింహ గర్జన భారీ సభను ఎప్పుడు నిర్ణయించే విషయంపై చర్చించి త్వరలోనే తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ విషయాన్ని రాయలసీమ మాలలందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత నాయకులు దుగ్గాణి జయరాం, తాళ్లపాక రాము, యనమల రాజకుమార్, కే.మురళి, సుబ్రహ్మణ్యం, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కు అజ్మీర రాందాస్ విజ్ఞప్తి



**హైదరాబాద్, మార్చి 21 (నిఘా న్యూస్):** తెలంగాణా పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణా రాష్ట్ర పోలీస్ గృహ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫౌండర్ అజ్మీరా రాందాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రలో రిటైర్డ్ అయిన 70 ఏళ్ల ఆర్.సి కుమార్ గవర్నమెంట్ అప్రూవల్ లేకుండా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రూ.2.50 లక్షల జీతం తీసుకుంటూ గవర్నమెంట్ జీవోకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆర్.సి కుమార్ పై సమగ్ర విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించలన్నారు. అలాగే పోలీస్ గృహ సంస్థలో 30 సం.లు పనిచేస్తున్న రెగ్యులర్ ఎంప్లాయ్ ని ఆర్.సీ కుమార్ పోస్టులో జనరల్ మేనేజర్ ప్రమోషన్ కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై కక్షగట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక డిప్యూటి ఈఈ ఎలక్ట్రికల్ పోస్ట్ సాంక్షన్ లేకుండా కూడా క్వాలిటీ కంట్రోల్ లోకి వేయడం జరిగిందన్నారు. ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెగ్యులర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడన్నారు. ఒక ఎస్టీ ఈఈ ని సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడని ఆరోపించారు. ఇతను తప్పుడు డిపిసి అప్రూవ్ చేయించి తన వర్గమైన మహిళ డిఈఈ కి ఈమధ్యనే ప్రమోషన్ కల్పించాడన్నారు. హెడ్ ఆఫీస్లో పనిచేసే ఒక మహిళా ఎఓని డివిజన్ ట్రాన్స్ ఫర్ చేశాడని అన్నారు. ఇతని వర్గమైన మహిళా ఉద్యోగిని హెడ్ ఆఫీసులో ట్రాన్స్ ఫర్ చేయడం జరిగినదన్నారు. గవర్నమెంట్ జీవో ప్రకారం గౌరవ వేతనం రూ.50 వేలు లేదా రూ.35 వేలు ఇవ్వాలి, కానీ తన జీతం రూ.2.50 లక్షలకు పెంచుకున్నాడని ఆరోపించారు. రెండు సం.లు తెలంగాణా పోలీస్ గృహ సంస్థలో పనిచేసే విధంగా తన ఆర్డర్ తనే తీసుకున్నాడన్నారు.

# అఖిలపక్ష ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

## క్రమం తప్పకుండా వివిధ పక్షాలతో సమావేశమై సలహాలు తీసుకుంటాం






**శామీర్ పేట, మార్చి 21 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలోనే కాకుండా క్రమం తప్పకుండా సమావేశమై అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకోని భారత ఎన్నికల కమీషన్ కు పంపుతామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ కు అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో జనాభా పెరుగుతున్నందున ఓటర్లు కూడా పెరగడం జరుగుతుందని అందుకనుగుణంగా బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. సరళీకృత ఓటరు జాబితాలను అవసరమైన మేరకు ఎప్పటికపప్పుడు మార్పులు, చేర్పులు చేస్తూ అట్టి మార్పుల వివరాలను ను బిఎల్ ఎలు ఓటర్లకు తెలియజేయాలని తెలిపారు. సాధారణ అభ్యర్థనలు ఏమైనా ఉంటే కమీషన్ దృష్టికి తీసుకువళ్లడం జరుగుతుందన్నారు. బూతులను షిఫ్టు చేయడం కష్టమని, అవసరమైన మేరకు కొత్త పోలింగ్ బూతులను కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఒకే కుటుంబ సభ్యులు వేరు వేరు బూతులలో ఓటరు నమోదు ఉన్నట్లయితే వారు ఫామ్ - 8 లో బూతు మార్పుకు అప్లై చేసుకోవచ్చని సూచించారు. పార్టీ ప్రతినిధుల సూచనల మేరకు తండాలలో పరిశీలించి అవసరమైన చోట కొత్త బూతులను ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఇవన్ని చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని పార్టీల ప్రతినిధులను జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే తప్పనిసరిగా క్లియర్ చేసుకొవాలని పార్టీ ప్రతినిధులకు కలెక్టరు సూచించారు. ఏవైనా సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత పై ఆరోగ్యశాఖ సమీక్ష





**శామీర్ పేట, మార్చి 21 (నిఘా న్యూస్):** మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో "వేడి - ఆరోగ్యం, హీట్‌వేవ్" పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధ్యక్షత వహించగా డా" సి ఉమా గౌరీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం వాటి వల్ల జరిగే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనే విధానాలపై దృష్టి పెట్టింది. సమావేశంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ప్రదర్శించగా, ఆపై ప్రజలలో అవగాహన సృష్టించడానికి ఒక పోస్టర్ విడుదల చేశారు. టాస్క్ ఫోర్స్ సమావేశంలో, ముఖ్యంగా, తీవ్రమైన వేడి వరుసగా అధిక ఉష్ణోగ్రతల సందర్భాల్లో ఆరోగ్య సౌకర్యాలకు ప్రాథమిక సేవలకు సమర్థమైన యాక్సెస్ కల్పించడంపై చర్చలు జరిగాయి. వేడి జాగ్రత్తల గురించి సమయానికి ముందస్తు ప్రజలకు హెచ్చరికలను ఆరోగ్య సౌకర్యాలకు వారి ఇన్-చార్జీలకు అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. అంబులెన్సులు, ప్రాథమిక ఆరోగ్య సేవలు, నీరు, ఐస్ ప్యాక్స్, వంటి సామగ్రితో సేవలను అందించడానికి అవసరమైన ప్రిపరేషన్‌పై కూడా చర్చ జరిగింది. రెవెన్యూ, వ్యవసాయం, నీరు శానిటేషన్, కృత్రిమ పోషణ, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐసిడిఎస్, వాతావరణం, సంక్షేమం కాలుష్య నియంత్రణ బోర్డు వంటి ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌లకు రాధిక గుప్తా తగు సూచనలు ఇచ్చారు. అలాగే ఈ సమావేశంలో వేడి ప్రభావాలకు ఎక్కువగా దారితీసే మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు పెద్ద వేదికలు, బయట జరిగే బహిరంగ కార్యక్రమాల వంటి హాట్ స్పాట్లను గుర్తించడం ఎంతో అవసరమని డా సి ఉమా గౌరీ తెలిపారు. ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను, శీఘ్ర శీతలీకరణ చర్యలను సమర్థంగా ఏర్పాటు చేయడం గురించి కసరత్తు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ టాస్క్ ఫోర్స్ సమావేశంలో, నోడల్ అధికారి నాన్ - కమ్యూనికబుల్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మల్లిశ్వరి, కీసర మాల్కాజిగిరి డివిజన్ల డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ శోభా రాణి, ఎన్ వి బి డి సి పి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఎం సి హెచ్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్రకల, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్, మునిసిపల్ కమిషనర్లు ఇతర శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భరోసా కేంద్రంలో... వర్చువల్ ఎవిడెన్స్ ఫెసిలిటీ సేవలు ప్రారంభం

### హాజరైన మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన

**మేడ్చల్, మార్చి 21(నిఘా న్యూస్):** మేడ్చల్ భరోసా కేంద్రంలో శుక్రవారం ఫోక్సో బాధితులు తమ వాంగ్మూలాని స్వేచ్ఛగా చెప్పుకునేందుకు మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజనతో కలిసి వర్చువల్ ఎవిడెన్స్ ఫెసిలిటీ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోక్సో బాధితులకు లీగల్ అసిస్టెంట్‌ను అందిస్తూ కోర్టుకు నేరుగా వెళ్లకుండా తమ వాంగ్మూలని స్వేచ్ఛగా చెప్పుకునేందుకు వర్చువల్ ఎవిడెన్స్ ఫెసిలిటీ సేవలు ప్రారంభించామని తెలిపారు. ఇది బాధితులకు అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, రాముల నాయక్, డి ఐ సుధీర్ కృష్ణ, ఎస్సైలు మన్మద్, అశోక్, అనిత, భరోసా సిబ్బంది కళ్యాణి, సమీనా తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతి

- అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం
- కురుమల ఖ్యాతిని చాటేలా జయంతి సభలను నిర్వహించాలి
- రాష్ట్ర కురుమ సంఘం నేత రేవు కృష్ణయ్య



**హైదరాబాద్, మార్చ్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణకు దమ్ము ధైర్యమిచ్చి దొరల గుండెలను గడగడలాడించిన వీరుడు గొర్రెల కాపరి, కురుమల ఆత్మగౌరవం దొడ్డి కొమురయ్య కురుమ. ఆయన జయంతిని ఏప్రిల్ 3న రవీంద్ర భారతిలో జరుపుతున్న ప్రభుత్వానికి తెలంగాణ కురుమలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కురుమల ముద్దు బిడ్డ అయిన దొడ్డి కొమురయ్య కురుమ జయంతిని కురుమల పేరు ఎల్లలు దాటేలా సమాజంలో కురుమల పేరు చిర స్థాయిగా నిలిచిపోవాలంటే గొప్పగా జరుపుకొని దొడ్డి కొమురయ్య మా కురుమ అని గంభీరమైన గొంతుతో చాటి చెప్పాల్సిన అవసరముందని వారు పేర్కొన్నారు. కురుమల ఆత్మ గౌరవమైన దొడ్డి కొమురయ్య కురుమ పేరు వరంగల్ ఎయిర్ పోర్ట్, జనగామ జిల్లాకు పెట్టాలని ఆమరణ దీక్షలు చేయాలని కురుములు పిలుపునిచ్చారు. కురుమల%ఎ% ఆత్మగౌరవమైన దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహాలన్నీ ట్యాంక్ బండ్ పై పెట్టాలని, కురుమల ఆత్మగౌరమైన దొడ్డి కొమురయ్య వారసులను గౌరవించాల్సిన అవసరముందని కురుమ సంఘం రాష్ట్ర నేత రేవు కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రోటోకాల్ పై స్పీకర్‌కు ఫిర్యాదు

### క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ

### స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అందని ఆహ్వానం



**ఉప్పల్, మార్చి 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయం గురించి స్పీకర్ ప్రసాద్ కుమార్ ని కలిసి చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో ఈ మేరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం అందలేదు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## టిటిడి భూముల లీజు రద్దుపై

# సిఐటియు హర్షం

### అలిపిరి వద్ద భక్తుల కోసం వసతి గదులు నిర్మించాలి



**తిరుపతి, మార్చి 21 (నిఘా న్యూస్):** గత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కేటాయించిన 35 ఎకరాల భూముల లీజును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రద్దు చేయడం పై సిఐటియు హర్షం వ్యక్తం చేస్తున్నదని జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆ ప్రకటనలో తెలిపారు. ఒబేరాయ్ సంస్థ తిరుపతి నగరంలో స్టార్ హోటల్ ను నిర్మించాలనుకుంటే ప్రభుత్వం మరోచోట భూములను కేటాయించవచ్చని టీటీడీ స్థలాలను కేటాయించాల్సిన అవసరం లేదని అన్నారు. అలిపిరి వద్ద భక్తుల సౌకర్యాలకై టిటిడికి భూముల అవసరం ఉండగా, ఏకపక్షంగా గత చంద్రబాబు ప్రభుత్వం దేవలోక్ పేరిట వెలసిన ఓ కంపెనీకి భూములు కేటాయించటాన్ని తాము తప్పు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒబెరాయ్ గ్రూప్ వారికి స్టార్ హోటల్ నిర్మాణం పేరిట భూములు కేటాయించటాన్ని కూడా తాము తీవ్రంగా వ్యతిరేకించామని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకుంటున్న 35ఎకరాల భూములలో భక్తులకు ఉపయోగపడే సౌకర్యాలు కాంప్లెక్స్ ను నిర్మించాలని కోరారు. సామాన్య భక్తులకు వసతి దుర్భరంగా మారుతున్న నేపథ్యంలో డార్మెటరీలను పెద్ద సంఖ్యలో నిర్మించాల్సిన అవసరం ఉందని కందారపు మురళి ఆ ప్రకటనలో తెలిపారు. తిరుపతి ప్రజల అవసరాలకై విద్యా వైద్య సంస్థల నిర్మాణం చేపట్టవచ్చని సూచించారు. అత్యంత విలువైన ఈ భూములను టీటీడీ తన అవసరాలకు వినియోగించుకోవాలని ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు లీజులుగా కట్టపెట్టే వ్యవహారాన్ని ఇకపై పూర్తిగా మానుకోవాలని కందారపు మురళి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కమిషనర్ పేరుతో...

# పన్నులు చెల్లించండి అంటూ నేరగాళ్ల ఫోన్

### సైబర్ తరహాలో ఘరానా మోసానికి స్కెచ్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్




**సంగారెడ్డి, మార్చ్ 21 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 100 శాతం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లు పన్ను వసులు తో పాటు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన షాపులకు ట్రేడ్ లైసెన్స్ లను రెన్యువల్ చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన సైబర్ నేరగాళ్లు సదాశివపేట పట్టణంలోని కొందరు దుకాణదారులకు నేను మున్సిపల్ కమిషనర్ ను మాట్లాడుతున్నాను. మీ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసింది. రెన్యువల్ చేసుకోవాలని నేను పంపించిన ఫోన్ పే గూగుల్ పే నెంబర్లకు అమౌంట్ పంపించాలని" ఆదేశాలు జారీ చేశారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, మిషన్ భగీరథ బిల్లులు చెల్లించాలని ఉదయం నుండి పలువురికి ఫోన్ కాల్స్ చేశారు.

**అప్పులు తీర్చలేక హమలీ ఆత్మహత్య..**

తాము పంపిన నెంబర్లకి గూగుల్ పే, కానీ ఫోన్ పే కానీ చేయాలంటూ సైబర్ నేరగాళ్ల ఆదేశించారు. కాగా సదాశివపేట కమిషనర్ గా మహిళా అధికారి ఉండటంతో అనుమానం చెందిన పలువురు వ్యక్తులు విషయం మున్సిపల్ కమిషనర్ ఉమారాణికి చెప్పడంతో అలెర్ట్ అయిన మున్సిపల్ కమిషనర్ సదాశివపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదాశివపేట పట్టణ ప్రజలు సైబర్ నేరగాళ్లు చేస్తున్న ఫోన్లకు రెస్పాన్స్ ఇవ్వవద్దని ఫోన్ పే, గూగుల్ పే లకు ఎలాంటి అమౌంట్ పంపించవద్దని సూచించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం

### మాదిగలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బలరామకృష్ణ



**కోరుకొండ, మార్చి 21 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో మాదిగ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శుక్రవారం కోరుకొండ క్యాంపు కార్యాలయంలో మాదిగ కుటుంబ సభ్యులను సన్మానించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఎస్సీ వర్గీకరణ అంశంపై రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ అంశం ఈ స్థాయి వరకు రావడానికి కారణం మంద కృష్ణ మాదిగ ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మాదిగ కులం అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో మంద కృష్ణ మాదిగ ఉద్యమం నడిపించారని కొనియాడారు. 4 నెలల వ్యవధిలో వర్గీకరణ అంశంపై కమిటీ నివేదిక ఇచ్చిందని, విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ, అంతర్గత వెనుకబాటుతనాన్ని విశ్లేషించి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వర్గీకరణ బిల్లు రూపొందించిందని చెప్పారు. ఎస్సీ వర్గాల్లో ఉన్న లోటుపాట్లు సవరించి వర్గీకరణ అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయనుందని ఎమ్మెల్యే బలరామకృష్ణ స్పష్టం చేశారు.

## బయో ప్రోడక్ట్ నకిలీ మందులు

### ఆరు లక్షల విలువైన మందులు స్వాధీనం

### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**ఏటూరునాగారం, మార్చి 21 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో బోదెబోయిన లక్ష్మి నివాసంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు అను వ్యక్తి గత కొంత కాలం నుండి బయో ప్రోడక్ట్ నకిలీ మందులు నిల్వచేసి విక్రయాలు జరుపుతున్నారన్న సమాచారంతో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి సోదాలు చేయగా లైసెన్స్ లేని బయో ప్రోడక్ట్ మందులు, బాటిల్స్ పై లేబుల్స్ లేని మందులు దొరికాయి. వాటి విలువ సుమారు ఆరు లక్షలు వరకు ఉంటాయని అధికారులు తెలిపారు. అనంతరం ఆ నకిలీ బాటిల్లను సీజ్ చేయడంతో పాటు వ్యవసాయ అధికారి ఫిర్యాదు మేరకు వెంకటేశ్వరరావుపై ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్పి శివం ఉపాధ్యాయ తెలిపారు. అంతేకాకుండా అనుమతులు లేకుండా ఎవరైనా ఫెస్టిసైడ్స్ విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఏఎస్పి అన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ బ్లింక్





**కరీంనగర్, మార్చ్ 21 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ఆచార్య యు.ఉమేష్ కుమార్ ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి ఇతర అతిథులతో కలసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తితో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మన దేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహించడం చాలా అభినందనీయమని ప్రోత్సాహకాలను అందించడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని హర్షం వ్యక్తం చేసారు. డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.

వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "జనని జనని", "ఛలో... ఛలో వచ్చిందమ్మా... ఆనందం తెచ్చిందమ్మ", "స్నేహితుడా... ఓ స్నేహితుడా", "ఓయ్ బాటసారి, చూద్దామా మన వేడుకలను చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేపట్టినటువంటి నవ్వుతో జబర్దస్త్ కార్యక్రమం కడుపారా నవ్వింపజేసింది. అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహింపబడిన వివిధ ప్రతిభపాటవ పోటీలలో, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు రాయలసీమ హక్కు

- కడప ఉక్కుపై నైతిక నిబద్ధత లేని బిజెపిని ప్రజలు ప్రశ్నించాలి
- ఉక్కుపై సామాజిక చైతన్యం లక్ష్యంగా సిపిఎం ఉద్యమం
- రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఉక్కు పరిశ్రమ నిర్మించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**పొద్దుటూరు, మార్చి 21 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పట్టణ కార్యాలయంలో, సిపిఎం పట్టణ కార్యదర్శి కే.సత్యనారాయణ అధ్యక్షతన, పొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాల సిపిఎం నాయకుల సమావేశం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 13 లో, కడప ఉక్కు పరిశ్రమ" కేంద్ర ప్రభుత్వ ఉక్కు పరిశ్రమలను నిర్మాణ సంస్థ "సేయిల్" ఆధ్వర్యంలో నిర్మిస్తామని పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదంతో లిఖితపూర్వకంగా తెలిపారని వారు గుర్తు చేశారు. దేశంలో నాటి ప్రతిపక్షం, నేటి పాలకపక్షం బిజెపి దానికి రాతపూర్వకంగా అంగీకరించిందని తెలిపారు. మూడవ దఫా ప్రధాని అయిన నరేంద్ర మోడీ, బిజెపి, కడప ఉక్కు పై నైతిక నిబద్ధతలేని వైఖరిని ప్రదర్శిస్తోందని, వారి పెదదోరనులపై కడప జిల్లా వ్యాప్తంగా సామాజిక చైతన్యం లక్ష్యంగా సిపిఎం జిల్లా కమిటీ ఉద్యమం చేపట్టనున్నదని, అందులో భాగంగానే మార్చి 26న పొద్దుటూరు పట్టణం నందు కడప ఉక్కుపై సదస్సు నిర్వహిస్తోందని, ప్రజా అనుకూల మేధావులు రాజకీయాలకు అతీతంగా వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేన, వైసిపి స్వార్థ రాజకీయాల కోసం కడప ఉక్కు పై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని వారు విమర్శించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు లిబర్టీ డిఫాల్ట్ ప్రైవేట్ కంపెనీలను తెచ్చి శంకుస్థాపనలు చేసిందని, టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఏపీ హై గ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో ఇరువురు కడప జిల్లా ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి అనువైన భూమి, నీరు, విద్యుత్తు, లైన్ స్టోన్, డోలమైక్, ముడి ఇనుము, నౌక రైల్వే రోడ్డు ట్రాన్స్పోర్ట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 95 శాతం అనుకూలమైన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసుల రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు వి.పెద్ద బయన్న, డాక్టర్ తవ్వా సురేష్, శేఖర్, బాలసుబ్బయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ కవర్ కట్టిన కాయకు

# మార్కెట్ కంటే రెట్టింపు ధర

### ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ



**చంద్రగిరి, మార్చి 21 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో మామిడిలో టేబుల్ రకాలయిన బేనిషా, మల్లిక, రసాలు, పెద్ద నీలం, నీలం, ఖాదర్, హిమాయత్ పసంద్, కలర్ తోతాపురి రకాలకు ఫ్రూట్ కవర్స్ కట్టే సంప్రదాయాన్ని కాలానుగుణంగా మామిడి రైతులు అనుసరించాలని శుక్రవారం చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ తెలిపారు. ఫ్రూట్ కవర్స్ వాడటం వలన కాయ దశలో మామిడిని ఆశించే మంగు, టెంక పురుగు,ముడ్డి పుచ్చు పురుగు,పండు ఈగ, తెగుళ్ళు, ఎండ తీవ్రత, వడగండ్ల వాన నుండి కాయలను కాపాడుకోవచ్చు. ఈ ఫ్రూట్ కవర్ కట్టిన కాయ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర లేదా రెట్టింపు ధరకు అమ్మవచ్చని తెలిపారు. ఫ్రూట్ కవర్స్ ను కాయ కోడి గుడ్డు పరిమాణంలో ఉన్నపుడు కట్టాలి. కట్టిన యాభై రోజుల తరువాత కాయలని కోయవలసి ఉంటుంది. ఈ విధంగా కవర్ కట్టిన కాయలు ఎక్కువ రోజులు పాడవకుండా నిల్వ కూడా ఉంటాయి. కాయ పరిమాణాన్ని బట్టి నాలుగు రకాల ఫ్రూట్ కవర్ సైజ్ లు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు నాలుగు వేలరూపాయలు గరిష్టంగా 2.5 ఎకరాకు పది వేలు రూపాయలు రాయితీ కూడా ఇస్తుందనీ, ఆసక్తి గల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఉద్యాన అధికారిణి తెలిపారు. తొండవాడ గ్రామానికి చెందిన రైతు వెంకట్రామిరెడ్డి మామిడి తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకూరాలు లత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com